# January - 2022

## పెసరలో సమగ్ర సస్యరక్షణపై శిక్షణ



తెగుళ్ల నివారణపై అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

నింద్ర, జనవరి 5: నింద్ర మండలం మంగళగిరి కండ్రిగలో పెసరలో సమగ్ర సస్యరక్షణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కరకంబాడి రాస్ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు పురుగులు, తెగుళ్ళ నివారణపై అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ కేవీకే శాస్త్రవేత్త సుధాకర్, రామకుమార్‌లు మాట్లాడుతూ రసం పీల్చే పురుగులు నల్లజీడ, తామర పురుగు, తెల్ల రెక్కల పురుగులను గుర్తించి లక్షణాలు, నివారణ చర్యల గురించి వివరించారు. అదే విధంగా పంట పొలాల వద్దకు వెళ్లి ఆకు ముడత, పురుగు నివారణ చర్యలు వివరించి వాటి నివారణకు అవసరమైన వివిధ పురుగు మందులు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో పెసర ప్రదర్శన క్షేత్రాలు సందర్శించారు.

---

సాక్షి చిత్తూరు 5/6

## 'గుత్తా' ఆశయాలు గొప్పవి



శ్రీకాళహస్తి : నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న ఆకర్ష్ రెడ్డి



రేణిగుంట కేవీకేలో..

శ్రీకాళహస్తి: రాష్ట్రీయ సేవా సమితి వ్యవస్థాపకులు పద్మశ్రీ డాక్టర్ గుత్తా మునిరత్నం ఆశయాలు గొప్పవని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమారుడు బియ్యపు ఆకర్ష్ రెడ్డి అన్నారు. గుత్తా మునిరత్నం 87వ జయంతిని గురువారం స్థానిక రాస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. బియ్యపు ఆకర్ష్ రెడ్డి మునిరత్నం సేవలను ప్రస్తుతించారు. అనంతరం నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అలాగే టైలరింగ్ శిక్షణ పొందిన 60 మంది మహిళలకు రాస్ జన శిక్షణ సంస్థ, స్కిల్ ఇండియా కేంద్ర ప్రభుత్వం సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ లోకేష్, న్యాయవాది భక్తవత్సలం, ఆనంద్ రెడ్డి, రాస్ బాలాజీ రెడ్డి, రాస్ నిర్వాహకులు పాల్గొన్నారు.

రేణిగుంట: రాస్ వ్యవస్థాపకులు గుత్తా మునిరత్నం చిత్రపటానికి మండలంలోని కరకంబాడి సమీపంలోని రాస్ కృషి విజ్ఞాన కేంద్రంలో ఘన నివాళులు అర్పించారు. రాస్ డైరెక్టర్ వెంకటరత్నం మాట్లాడారు. భారత వ్యవసాయ పరిశోధన మండలి సహకారంతో జిల్లాలో కృషి విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేసి జిల్లాలోని రైతులకు ఎనలేని సేవలను అందించారని మునిరత్నం సేవలను స్మరించారు. అలాగే స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేసి విరివిగా పొదుపు రుణాలను అందజేశారన్నారు. కార్యక్రమంలో రాస్ కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు, కేవీకే శాస్త్రవేత్తలు, పాలిటెక్నిక్ విద్యార్థులు పాల్గొన్నారు.

---

ఈనాడు : Eenad... epaper.eenadu.net

Main Edition | CHITTOOR | SUN MAG

## పొద్దు తిరుగుడుపై జాగ్రత్తలు తీసుకోవాలి

**రేణిగుంట:** పొద్దుతిరుగుడు పంట రబీ సీజన్‌లో జనవరి 15వ తేదీ వరకు విత్తుకోవచ్చని రాస్ కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు. ఈ పంటపై ఆయన మాట్లాడుతూ అలాకాని పక్షంలో జనవరి 15 నుంచి ఫిబ్రవరి 15వ తేదీ లోపు వేసవి పంటగా దీనిని విత్తుకోవచ్చన్నారు. కేబీఎస్‌హెచ్ 44, కేబీఎస్‌హెచ్ 53, డీఆర్ఎస్‌హెచ్ 1, ఎన్‌డీఎస్‌హెచ్ 1012 రకాల విత్తనాలను రైతులు ఉపయోగించుకోవాలన్నారు. ఎకరాకు 2 కిలోల విత్తనాలు సరిపోతాయని తెలిపారు. ముఖ్యంగా కలుపు నివారణకు ఎకరాకు 1 లీటర్ పెండిమిథాలిన్‌ను 200 లీటర్ల నీటిలో కలిపి విత్తిన మూడు రోజుల్లోపు పిచికారీ చేస్తే మరో 25 రోజుల వరకు కలుపు రాకుండా నివారించవచ్చన్నారు. ఎకరాకు 150 కిలోల ఎస్ఎస్‌పీ ఎరువును దుక్కిలో వేసుకోవాలని సూచించారు. పొలం చుట్టూ ఆవాలు వేసుకుంటే తేనెటీగల సంఖ్య ఎక్కువై పరపరాగ సంపర్కం వృద్ధి చెంది దిగుబడి పెరగడానికి వీలు కలుగుతుందన్నారు.



డాక్టర్ శ్రీనివాసులు

---

ఆంధ్రప్రభ 6/16

## రాస్ పాలిటెక్నిక్ కళాశాలలో వ్యాక్సిన్ డ్రైవ్

**రేణిగుంట జనవరి 7 (ప్రభ న్యూస్):** రాష్ట్ర కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు వ్యాక్సిన్ డ్రైవ్ ను ఆ కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త హెడ్ డాక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాలలోని 40 మంది విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులు కూలీలకు కోవిడ్ మొదటి రెండు డోస్ లు వేశారు. కరోనా మూడవదశ ఉగ్ర రూపం దాల్చే అవకాశం ఉందని వైద్య నిపుణులు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా కరోనా వ్యాక్సిన్ వేసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు



విద్యార్థులకు వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది

వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

